ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- నారాయణపేట ఎమ్మెల్యే పర్ణికారెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పర్ణికారెడ్డి

కోయిలకొండ, మార్చి 22 : ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తానని నారాయణపేట ఎమ్మెల్యే డాక్టర్ పర్ణికారెడ్డి సూచించారు. మండలంలోని ఇబ్రహీంనగర్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. మండల సమస్యలను దశల వారీగా పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. కోయిల్‌సాగర్ ఎత్తు పెంచడం లేదని, లేనిపోని పుకార్లు నమ్మవద్దని సూచించారు. రాయితీ గొర్రెల కోసం కట్టిన డీడీలను తిరిగి అందజేస్తామని వెల్లడించారు. సమావేశంలో నాయకులు రవీందర్, విద్యాసాగర్‌గౌడ్, రామస్వామి, మహేందర్‌గౌడ్, సుధాకర్‌రెడ్డి, శేఖర్, రవినాయక్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలి

ప్రచార రథాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శ్రీహరి

మక్తల్ టౌన్, మార్చి 22 : పార్లమెంట్ ఎన్నికల్లో మహబూబ్‌నగర్ కాంగ్రెస్ అభ్యర్థి వంశీచంద్‌రెడ్డి గెలుపునకు ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని మక్తల్ ఎమ్మెల్యే శ్రీహరి అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే నివాసంలో పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించిన ఎన్నికల ప్రచార రథాన్ని జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మట్లాడుతూ రాష్ట్రంలో తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో ఇచ్చిన హామీలన్నీ నిలబెట్టుకున్నదన్నారు. వంశీచంద్‌రెడ్డి గెలుపునకు ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు ఉన్నారు.

అడుగడుగునా అడ్డుకొని ప్రశ్నించాలి

- బీజేపీ ఎంపీ అభ్యర్థి డీకే అరుణ

సమావేశంలో మాట్లాడుతున్న డీకే అరుణ

మహబూబ్‌నగర్ అర్బన్, మార్చి 22 : మహిళలకు అన్ని రంగాల్లో అండగా ఉంటామని చెప్పి నమ్మించిన కాంగ్రెస్ పార్టీ.. అధికారంలోకి వచ్చాక మోసం చేస్తున్నదని బీజేపీ ఎంపీ అభ్యర్థి డీకే అరుణ ఆరోపించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని పద్మావతికాలనీ కాశీకాంబ కల్యాణ మండపంలో నిర్వహించిన 'ప్రశ్నిస్తున్న తెలంగాణ మహిళాశక్తి' కార్యక్రమానికి ఆమె హాజరై మాట్లాడారు. కాంగ్రెసోళ్లు పాలించే స్థాయిని కోల్పోయారని, ఉచితాల పేరుతో అధికారంలోకి వచ్చిన ప్రభుత్వాన్ని అడుగడుగునా అడ్డుకొని ప్రశ్నించాలని పిలుపునిచ్చారు. మహిళలకు రూ.2,500, రూ.500కే గ్యాస్ కనెక్షన్ వంటి గ్యారెంటీలు ఆర్భాటాలకే పరిమితమయ్యాయని విమర్శించారు. కార్యక్రమంలో మహిళా మోర్చ రాష్ట్ర అధ్యక్షురాలు శిల్పారెడ్డి తదితరులు ఉన్నారు.

'బార్' అధ్యక్ష పదవికి త్రిముఖ పోటీ

నారాయణపేట, మార్చి 22 : న్యాయవాదుల బార్ అసోసియేషన్ అధ్యక్ష పదవికి ముగ్గురు బరిలో నిలిచారు. మిగతా పోస్టులకు సింగిల్ నామినేషన్లు దాఖలయ్యాయి. పేట బార్ అసోసియేషన్ ఎన్నికల కోసం ఈనెల 15న నోటిఫికేషన్ విడుదల కాగా 18 నుంచి 20వ తేదీ వరకు నామినేషన్లు స్వీకరించారు. అధ్యక్ష పదవి కోసం ప్రస్తుత అధ్యక్షుడు దామోదర్‌గౌడ్ నామినేషన్ వేయగా, సీనియర్ అడ్వకేట్ మల్లికార్జున్, మాజీ అధ్యక్షుడు రఘువీర్‌యాదవ్ కూడా నామినేషన్లు వేశారు. స్పోర్ట్స్ అండ్ కల్చరల్ పదవి కోసం వెంకట్‌రాజ్, మున్వర్ అహ్మద్ ఫారుఖీ నామినేషన్లు దాఖలు చేశారు. ఉపాధ్యక్ష పదవికి నందూ నామాజీ, ప్రధాన కార్యదర్శి పదవికి చెన్నారెడ్డి, సంయుక్త కార్యదర్శి పదవికి భీమ్‌రెడ్డి, కోశాధికారి పదవికి శ్రీనివాస్, లైబ్రరీ పోస్టుకు ఫయాజ్ హైమద్‌తాచీలు నామినేషన్లు దాఖలు చేశారు. శుక్రవారంతో నామినేషన్ల ఉపసంహరణకు గడువు కావడంతో వెంకట్‌రాజ్ విత్‌డ్రా చేసుకున్నాడు. దీంతో అధ్యక్ష పదవికి తప్పా మిగతా కార్యవర్గానికి పోటీ లేకుండా పోయింది. ఈనెల 28న ఉదయం 10 నుంచి సాయంత్ర 4గంటల వరకు పోలింగ్ జరుగనున్నది. 5 గంటల నుంచి ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలు వెల్లడిస్తారు.

PUBLIC NOTICE

My clients 1. Mohammad Ibrahim Ahmed, S/o. Mohammad Sikander Ali, Age 31 years, Occ: Business, R/o. H.No. 5-119, Hodedar Mohalla, Ibrahimpatnam (M), R.R.Dist, 2. Mohiuddin Ahmed S/o. Mohd Khaja, Age 48 years, Occ: Business, R/o. 17-2-981/2, Rain Bazar, Yakuthpura, Hyderabad, has enter into an agreement of sale purchase from Kethavath Raju, S/o. Kethavath Kotya, Age 50 years, Occ: Business, R/o. H.No. C-25, Marribayitanda, Balanagar, Rajapur, Mahaboobnagar Dist. Aadhar No. 770230418055 in respect of Land adm Ac.0-11 gts out to total land adm 0-14 gts, in Sy.No. 189/U/3, Rajapur (V) & (M), Mahaboobnagar Dist. and paid substantial amounts to the Kethavath Raju. If any body having any objection or claim whatsoever upon said property may contact the undersigned with relevant material paper within 7 days from the date of this notice, failing which my client will proceed for completion of sale transaction and thereafter no such claim or objection will be entertained

Sd/- S.Madhu Kumar, Advocate
R/o. 16-11-476/93
Dilsukhnagar, Hyd
Cell No. 9247352218

బహిరంగ ప్రకటన

సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా మా క్లయింట్ M/s శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ నారాయణపేట బ్రాంచ్ వారు Maddur Kurmaiah S/o M. Thimmanna, age 38 years, Occ: Business, R/o H.No.9-8, Dandu Majara, Makthal Vil., Makthal Mandal, Narayanpet Dist., **Applicant / Borrower,** గారికి ఇచ్చు వ్యాపార లోన్ వ్యవహారాలలో తమ సొంత ఆస్తిని తనఖా పెట్టుటకు అంగీకరించినారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఆక్షేపణలు మరియు క్లైయిములు ఉన్న యెడల ఈ తేది నుండి 3 రోజులలో మా ఆఫీస్‌లో గాని లేదా మా క్లయింట్ ఆఫీస్‌లో గాని సంప్రదించగలరు.

SCHEDULE OF THE PROPERTY

Residential plot No.32 admeasuring 126.19 Sq.Yrds., out of Sy.No.49/a/A, situated at Dandu, Kammathnarva Village Shivara of Makthal Mandal, Narayanpet Dist., which is bounded as under; **East:** Plot No.31, **West:** Plot No.32A, **North:** 15Ft. wide Road, **South:** Open plot of Kurmaiah.

MALLIKARJUN B.A, LL.B.,
Advocate, 1-6-41/12, Satya Sai Colony, Narayanpet. Cell: 9440393742

బహిరంగ ప్రకటన

సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా మా క్లయింట్ M/s శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ నారాయణపేట బ్రాంచ్ వారు Vathugundla Venkatappa S/o Bassappa, age 45 years, Occ: Agri., R/o H.No.2-182/A, Dorepalli Village, Maddur Mandal, Narayanpet Dist., **Applicant / Borrower,** Smt. Vathugundla Laxmi W/o Vathugundla Venkatappa, age 40 years, Occ: Agri., R/o H.No.2-182/A, Dorepalli Village, Maddur Mandal, Narayanpet Dist. **Co-Borrowers/ Prop. Holders** గారికి ఇచ్చు వ్యాపార లోన్ వ్యవహారాలలో తమ సొంత ఆస్తిని తనఖా పెట్టుటకు అంగీకరించినారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఆక్షేపణలు మరియు క్లైయిములు ఉన్న యెడల ఈ తేది నుండి 3 రోజులలో మా ఆఫీస్‌లో గాని లేదా మా క్లయింట్ ఆఫీస్‌లో గాని సంప్రదించగలరు.

SCHEDULE OF THE PROPERTY

Unnumbered Residential plot admeasuring 484 Sq.Yrds., out of Sy.No. 363/U & 366/5, NALA proceedings No. 2300716318 dated 16-09-2023 situated at Dorepalli Village Shivara of Maddur Mandal, Narayanpet Dist., which is bounded as under; **East:** Land of Kottapalli Nagappa, **West:** Place of Kanagalla Manemma, **North:** Place of Kanagalla Chinnaiah, **South:** Place of Vattugundla Bassappa.

MALLIKARJUN B.A, LL.B.,
Advocate, 1-6-41/12, Satya Sai Colony, Narayanpet. Cell: 9440393742

బహిరంగ ప్రకటన

సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా మా క్లయింట్ M/s శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ నారాయణపేట బ్రాంచ్ వారు Smt. D. Priyanka W/o Nagaraju, age 20 years, Occ: Housewife, R/o H.No.4-22, Narva Village, Narva Mandal, Narayanpet Dist., **Applicant / Borrower,** గారికి ఇచ్చు వ్యాపార లోన్ వ్యవహారాలలో తమ సొంత ఆస్తిని తనఖా పెట్టుటకు అంగీకరించినారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఆక్షేపణలు మరియు క్లైయిములు ఉన్న యెడల ఈ తేది నుండి 3 రోజులలో మా ఆఫీస్‌లో గాని లేదా మా క్లయింట్ ఆఫీస్‌లో గాని సంప్రదించగలరు.

SCHEDULE OF THE PROPERTY

Residential plot (part) admeasuring 241.50 Sq.Yrds., out of Sy.No. 487/2, situated at Narva Village Shivara of Narva Mandal, Narayanpet Dist., which is bounded as under; **East:** Land of S. Ayyappa, **West:** Some open place, **North:** 20 Ft wide Road, **South:** Land of Shanthanna.

MALLIKARJUN B.A, LL.B.,
Advocate, 1-6-41/12, Satya Sai Colony, Narayanpet. Cell: 9440393742

బహిరంగ ప్రకటన

సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా మా క్లయింట్ M/s శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ నారాయణపేట బ్రాంచ్ వారు Ramu Naik S/o Rupla Naik, age 32 years, Occ: Business, R/o H.No.22-56/1, Patha Kodangal Thanda, Parsapur, Kodangal Mandal, Vikarabad Dist., **Applicant / Borrower,** Smt. Jarpula Manjula Bai W/o Ramu Naik, age 27 years, Occ: Housewife, R/o H.No.22-56/1, Patha Kodangal Thanda, Parsapur, Kodangal Mandal, Vikarabad Dist., **Co-Borrowers/ Prop. Holders** గారికి ఇచ్చు వ్యాపార లోన్ వ్యవహారాలలో తమ సొంత ఆస్తిని తనఖా పెట్టుటకు అంగీకరించినారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఆక్షేపణలు మరియు క్లైయిములు ఉన్న యెడల ఈ తేది నుండి 3 రోజులలో మా ఆఫీస్‌లో గాని లేదా మా క్లయింట్ ఆఫీస్‌లో గాని సంప్రదించగలరు.

SCHEDULE OF THE PROPERTY

Residential plot bearing No.11 admeasuring 125 Sq.Yrds., out of Sy.No. 1790/Ba/1/2 & 1790/Ba/2, situated at Kosgi Village Shivara of Kosgi Mandal, Narayanpet Dist., which is bounded as under; **East:** Plot No.9 & 10, **West:** Plot No.12, **North:** Plot No.7, **South:** 20Ft. wide Road.

MALLIKARJUN B.A, LL.B.,
Advocate, 1-6-41/12, Satya Sai Colony, Narayanpet. Cell: 9440393742

హామీలన్నీ అమలు చేస్తాం

- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

మహబూబ్‌నగర్ టౌన్ : ఇండోర్ స్టేడియంలో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే యెన్నం

మహబూబ్‌నగర్ టౌన్, మార్చి 22 : ఇచ్చిన హామీలన్నీ వందరోజుల్లో అమలు చేస్తున్నామని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మార్నింగ్‌వాక్‌లో భాగంగా శుక్రవారం స్టేడియం, బాలుర కళాశాల మైదానాలతోపాటు పలు ప్రాంతాల్లో మహబూబ్‌నగర్ లోక్‌సభ అభ్యర్థి వంశీచంద్‌రెడ్డితో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వంశీచంద్‌ను గెలిపిస్తే కేంద్రం నుంచి మరిన్ని నిధులు తీసుకొస్తారని, ఆయన గెలుపునకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌గౌడ్, వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా నిర్వహించాలి

హన్వాడ, మార్చి 22 : తిరుమలనాథస్వామి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి సూచించారు. శుక్రవారం మాదారం సమీపంలోని కొండపై వెలసిన తిరుమలనాథస్వామి ఉత్సవాలకు సంబంధించిన కరపత్రాలను ఎమ్మెల్యే జిల్లా కేంద్రంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదు రోజుల పాటు ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించాలన్నారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు తాగునీటి సౌకర్యం కల్పించి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని కార్యకర్తలకు సూచించారు. ఆలయ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు. రథోత్సవం రోజు అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ఆలయ కమిటీసభ్యులు చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో నాయకులు మహేందర్, వెంకట్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, వెంకట్రాములు, కృష్ణ పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ జల దినోత్సవం

నారాయణపేటరూరల్ : సేవ్ ది వాటర్ ఆకారంలో జాజాపూర్ ఉన్నత పాఠశాల విద్యార్థులు

పాలమూరు, మార్చి 22 : జిల్లాకేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో శుక్రవారం ప్రపంచ జల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నీటి ఆవశ్యకతను ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు. అదేవిధంగా నీటి సంరక్షణకు చేపట్టాల్సిన పద్ధతులు, నీరు జీవకోటికి ఎంత అవసరమనే విషయాన్ని విద్యార్థులకు ప్రయోగాల రూపంలో వివరించారు. అందులో భాగంగా విద్యార్థులకు డ్రాయింగ్, కవిత్వం, పాటలు, చర్చ, ఉపన్యాసం వంటి పోటీలు నిర్వహించగా విజేతలను డీఈవో రవీందర్ అభినందించి బహుమతులను అందజేశారు. అదేవిధంగా మహబూబ్‌నగర్‌లోని ఎన్టీఆర్ మహిళా డిగ్రీ కళాశాలలో శుక్రవారం ప్రపంచ జలదినోత్సవం సందర్భంగా నీటి ఆవశ్యకత, సంరక్షణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ విజయ్‌కుమార్ 'నీటితోనే శాంతి, శ్రేయస్సు' అనే అంశాన్ని వివరించారు. నీరు లేకుంటే జీవరాశి మనుగడ అసాధ్యమని, నీటి సంరక్షణలో భాగం కావాలని పిలుపునిచ్చారు. అనంతరం సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమాల్లో జిల్లా సైన్స్ అధికారి శ్రీనివాసులు, బయాలాజికల్ సైన్స్ ఫోరం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బషీర్, నర్సింహులుగౌడ్, విద్యావతి, రాములు, రసాయన శాస్త్ర విభాగాధిపతి లావణ్య, అధ్యాపకులు స్వాతి, మార్కండేయ, డా.ప్రవీణ్‌కుమార్, రాజేశ్వరి పాల్గొన్నారు.

నీటి వనరులను కాపాడుకోవాలి

ఊట్కూర్, మార్చి 22 : భవిష్యత్ తరాలకు ఇబ్బందులు రాకుండా నీటి వనరులను కాపాడుకోవాలని చిన్నపొర్ల జెడ్పీ హైస్కూల్ ఇన్‌చార్జి హెచ్‌ఎం జగన్నాథ్‌రావు అన్నారు. ప్రపంచ జల దినోత్సవం సందర్భంగా యంగ్ ఎర్త్ క్లబ్ లీడర్లు శుక్రవారం పాఠశాల విద్యార్థులకు నీటి సంరక్షణపై అవగాహన కల్పించారు. వేసవిలో పక్షులు, మూగ జీవాలకు నీళ్లు లేక చనిపోయే ప్రమాదం ఉందని, ప్రతిఒక్కరూ పక్షులకు నీరందేలా ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులు కాగితాలపై నీటి ప్రాధాన్యతను తెలియజేసే చిత్రాలను గీసి ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాయల్ హన్నా, నర్సింహ, కృష్ణమ్మ, భాస్కర్, శ్రీధర్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

నారాయణపేటలో..

నారాయణపేట రూరల్, మార్చి 22 : మండలంలోని జాజాపూర్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు నీటి పొదుపుపై సైన్స్ అధికారి భానుప్రకాశ్ ఆధ్వర్యంలో డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. అనంతరం విజేతలు మహేశ్, అంజలి, భారతిలకు హెచ్‌ఎం కనకప్ప బహుమతులను అందజేశారు.

మరికల్‌లో..

మరికల్, మార్చి 22 : నీటిని పొదుపుగా వాడుకోవాలని అవగాహన కల్పిస్తూ మండల కేంద్రంలో శ్రీవాణి విద్యామందిర్ పాఠశాల విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వినీతమ్మ పాల్గొన్నారు.

పాలమూరు : విజేతలతో జిల్లా సైన్స్ అధికారి శ్రీనివాసులు

బస్సు కిందపడి బాలిక మృతి

కోయిలకొండ, మార్చి 22 : ప్రైవేట్ స్కూల్ బస్సు డ్రైవర్ నిర్లక్ష్యపు డ్రైవింగ్‌కు నాలుగేండ్ల చిన్నారి మృతి చెందిన ఘటన కోయిలకొండ మండలం మోదీపూర్‌లో చోటుచేసుకున్నది. ఎస్సై రాఘవేందర్ తెలిపిన వివరాలు మేరకు.. గ్రామానికి చెందిన దాక్షాయిని శుక్రవారం రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తుండగా పారుపల్లిలో నిర్వహిస్తున్న శ్వేతా విద్యామందిర్ స్కూల్‌కు చెందిన బస్సు చిన్నారిని ఢీకొట్టింది. దీంతో చిన్నారి అక్కడికక్కడే మృతి చెందింది. డ్రైవర్ అజాగ్రత్తగా బస్సు నడపడం వల్లే చిన్నారి మృతి చెందిందని గ్రామస్తులు ఆరోపించారు. ఘటనపై చిన్నారి తల్లి అమృతమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

మహిళ అదృశ్యం

జడ్చర్ల టౌన్, మార్చి 22 : పట్టణంలోని ఇందిరానగర్‌కాలనీలో నివాసముంటున్న ఓ మహిళ అదృశ్యమైనట్లు వచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై చంద్రమోహన్ తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం ఇందిరానగర్‌కాలనీలో నివాసముంటున్న ఇమ్మడి కిష్టమ్మ ఈనెల 20న కల్లు తాగొస్తానని చెప్పి ఇంటి నుంచి వెళ్లి తిరిగిరాలేదు. ఆమె కోసం గాలించినా ఆచూకీ లభించకపోవటంతో కుటుంబసభ్యులు శుక్రవారం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

సమస్యలు పరిష్కరిస్తాం

మహబూబ్‌నగర్ టౌన్, మార్చి 22 : వార్డుల్లోని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌గౌడ్ అన్నారు. శుక్రవారం ఏనుగొండలో పర్యటించి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. వార్డులో పారిశుధ్య నిర్వహణను పరిశీలించారు. కమ్యూనిటీ భవనం మంజూరు చేయాలని ప్రజలు చైర్మన్ దృష్టికి తీసుకెళ్లారు. చెత్తను రోడ్లు, డ్రైనేజీల్లో వేయకుండా తడి, పొడిచెత్తను వేరు చేసి స్వచ్ఛ ఆటోకు అందజేయాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ షబ్బీర్ అహ్మద్, నాయకులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

చురుకుగా పూడికతీత పనులు

ధన్వాడ, మార్చి 22 : మండల కేంద్రంలోని పెద్దచెరువులో మూడు రోజులుగా పూడికతీత పనులు చురుకుగా సాగుతున్నాయి. పూడికతీతకు కలెక్టర్ రూ.10లక్షలు మంజూరు చేయడంతో జేసీబీలు ఏర్పాటు చేసి 30 ట్రాక్టర్లతో మట్టిని తరలిస్తున్నారు.

ఉపాధి కూలీల సంఖ్యను పెంచాలి

కోయిలకొండ, మార్చి 22 : ఉపాధి పనుల్లో కూలీల సంఖ్యను పెంచాలని డీఆర్‌డీవో నర్సింహులు సూచించారు. శుక్రవారం మండలంలోని రాంపూర్, మల్కాపూర్, కోయికొండ గ్రామాల్లో చేపట్టిన ఉపాధి హామీ పనులను ఆయన పరిశీలించి కూలీలకు ఓఆర్‌ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేసి మాట్లాడారు. అందరికీ పని కల్పించేలా సిబ్బంది కృషి చేయాలని సూచించారు. వేసవి దృష్ట్యా కూలీలకు చలువ పందిళ్లు వేసి తాగునీరు, ఓఆర్‌ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలన్నారు. అనంతరం మండల కేంద్రంలో అధికారులతో ఉపాధి పనులపై సమీక్షించారు. కార్యక్రమంలో ఎంపీడీవో కాళప్ప, సూపరింటెండెంట్ హరీశ్‌రెడ్డి, ఎంపీవో నసీర్ అహ్మద్, ఏపీఓ నర్సయ్య పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికకు ఏర్పాట్లు చేయాలి

- అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్

నారాయణపేట టౌన్ : మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ మయాంక్‌మిట్టల్

నారాయణపేట టౌన్, మార్చి 22 : మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ ఉప ఎన్నికకు ఏర్పాట్లు పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని కలెక్టరేట్‌లో సెక్టార్, జోనల్, రూట్ ఆఫీసర్లు, పీవో, ఏపీవోలతో సమావేశమై మాట్లాడారు. ఈనెల 28న ఉదయం 8 నుంచి సాయంత్రం 4గంటల వరకు పోలింగ్ ఉంటుందన్నారు. ఇందుకు గానూ పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు. శని, మంగళవారాల్లో రెండు దఫాలుగా ఎన్నికల విధుల్లో పాల్గొనే అధికారులకు మహబూబ్‌నగర్‌లో శిక్షణ ఉంటుందన్నారు. 27న డిస్ట్రిబ్యూటర్ సెంటర్‌లో ఎన్నికల సామగ్రి పంపిణీ చేస్తామని చెప్పారు. జిల్లాలో మొత్తం 205 మంది ఓటర్లు ఉన్నారని, వారికి గుర్తింపుకార్డులు కూడా ఇస్తామన్నారు. పోలింగ్ కేంద్రంలో రెండు సీసీ కెమెరాలు, కనీస వసతులు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. అసెంబ్లీ ఎన్నికల మాదిరిగా ఒక్కో పార్టీ తరపున ఒక ఏజెంట్, ఒక రిలీవర్‌ను మాత్రమే కేంద్రంలోకి అనుమతించాలన్నారు. ఓటర్లు పార్టీ గుర్తులు, కండువాలు, రుమాళ్లతో కేంద్రంలోకి రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో ఆర్డీవో మధుసూదన్, ఎస్‌డీసీ రాజేందర్‌గౌడ్, జెడ్పీ సీఈవో శైలజ, డిప్యూటీ సీఈవో జ్యోతి, డీఎస్పీ లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రతి కూలీకి ఉపాధి కల్పించాలి

వేసవిలో ప్రతి కూలీకి ఉపాధి కల్పించేలా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని కలెక్టరేట్‌లో ఉపాధి పనులపై సమీక్ష నిర్వహించి మాట్లాడారు. మండలంలో ఉపాధిహామీ పనులు కల్పించేందుకు ప్రణాళికలు తయారు చేయాలన్నారు. కూలీలకు తాగునీరు, ఇతర సౌకర్యాలు కల్పించాలన్నారు. సమావేశంలో డీఆర్డీవో రాజేశ్వరి పాల్గొన్నారు.

బెల్ట్ దుకాణాలను అరికట్టాలి



ఎక్సైజ్ అధికారులతో మాట్లాడుతున్న ఎస్పీ

నారాయణపేట, మార్చి 22 : జిల్లాలో అక్రమంగా నిర్వహించే బెల్ట్‌షాపుల్లో మద్యం విక్రయాల ను అరికట్టాలని ఎస్పీ యోగేశ్‌గౌతమ్ ఆదేశించారు. శుక్రవారం పట్టణంలోని తన కార్యాలయంలో ఎక్సైజ్ అధికారులతో ఎస్పీ సమావేశమై మాట్లాడారు. జిల్లాలోని సరిహద్దు చెక్‌పోస్టుల వద్ద సివిల్, ఎక్సైజ్ పోలీసులను నియమించాలన్నారు. అక్రమంగా తరలించే డబ్బు, మద్యం, గంజాయి, ఇతర విలువైన వస్తువుల రవాణా జరుగకుండా తనిఖీలు చేపట్టాలన్నా రు. సమావేశంలో డీఎస్పీ లింగయ్య, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ సుధాకర్, పేట, కోస్గి, ఎక్సైజ్ సీఐలు అశోక్‌కుమార్, బాలకృష్ణ, ఎస్సైలు రమేశ్, గురువయ్య, శిరీష తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌వో ప్లాంట్ ప్రారంభం

మూసాపేట(అడ్డాకుల), మార్చి 22 : మూసాపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఆర్‌వో ప్లాంట్‌ను డీఈవో రవీందర్ ప్రారంభించారు. మూసాపేట గ్రామానికి చెందిన దాత విద్యుత్ శాఖ విశ్రాంత ఉద్యోగి జనార్దన్ తాగునీరు అందించడానికి ఆర్‌వో ప్లాంట్‌ను ఏర్పాటు చేయించారు. ఆ ప్లాంట్‌ను డీఈవో, ఏఎంవో శ్రీనివాస్, సీఎంవో బాలుయాదవ్, ఎంఈవో రాజేశ్వర్‌రెడ్డి దాత జనార్దన్‌లు కలిసి ప్రారంభించారు. అనంతరం ఆయనను అభినందిస్తూ విద్యాశాఖ తరపున సన్మానించారు.

అడ్డాకుల మండల కేంద్రంలో అంతర్జాతీయ(ఇంటర్నేషనల్) పాఠశాల నిర్మాణానికి శుక్రవారం డీఈవో రవీందర్ స్థల పరిశీలన చేశారు. అడ్డాకులలో పాఠశాల నిర్మాణం కోసం మూడెకరాల స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా డీఈవో రవీందర్ మాట్లాడుతూ అంతర్జాతీయ స్థాయి పాఠశాలను నిర్మించేందుకు ప్రభుత్వం ఆదేశాలమేరకు అడ్డాకులలో ఉన్న మూడెకరాల భూమిని పరిశీలించినట్లుగా తెలిపారు.

కార్యక్రమంలో ఏఎంవో శ్రీనివాసులు, సీఈవో బాలుయా దవ్, తాసీల్దార్ మదన్మోహన్‌గౌడ్, ఎంపీడీ వో శ్రీనివాసులు, నాగయ్య పాల్గొన్నారు.

ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలి

నవాబ్‌పేట, మార్చి 22 : మిషన్ భగీరథ నీటి సరఫరాలో అంతరాయం ఏర్పడితే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్(ఈఈ) పుల్లారెడ్డి సంబంధిత అధికారులు, సిబ్బందిని ఆదేశించారు. శుక్రవారం కోళ్లగుట్టతండా, వెంకటేశ్వరతండా, కేశవరావుపల్లి, మేలోడ్కతండాల్లో పర్యటించి భగీరథ నీటి సరఫరాపై ఆ రా తీశారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులు, పంచాయతీ కార్యదర్శులకు ఈఈ పలు సూచనలు చేశారు. భగీరథ నీటి సరఫరాలో సమస్యలు తలెత్తితే వెంటనే చేతిపంపులను వినియోగించుకోవాలని, లేనిపక్షంలో వ్యవసాయ బోర్లను లీజుకు తీసుకొని నీటిని అందించాలన్నారు. వేసవి దృష్ట్యా అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో డీఈ రవిచంద్ర, ఎంపీడీవో శ్రీనివా స్, ఎంపీవో భద్రూనాయక్ పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ

దేవరకద్ర, మార్చి 22 : మండలంలోని అడవి అజిల్లాపూర్‌కు చెందిన బీఆర్‌ఎస్ నాయకుడు వెంకటన్న శుక్రవారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి గ్రామానికి చేరుకొని భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట నాయకుడు శ్రీకాంత్‌యాదవ్ ఉన్నారు.

సమన్వయంతో విధులు నిర్వర్తించాలి

- డీఎస్పీ సంగమత్ హిరేమత్

నారాయణపేట, మార్చి 22 : కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన పోలీసులు నేర సమాచారాన్ని ఇచ్చి పుచ్చుకోవాలని చించోలి డీఎస్పీ సంగమత్ హిరేమత్ అన్నారు. శుక్రవారం కర్ణాటక రాష్ట్రం కలిబుర్గి జిల్లాలో బార్డర్ పోలీసులతో సమన్వయ సమావేశం నిర్వహించి మాట్లాడారు. పార్లమెంట్ ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించేందుకు బార్డర్ పోలీసులు సమన్వయంతో విధులు నిర్వహించాలన్నారు. డబ్బు, మద్యం, ఇతర విలువైన వస్తువులు రవాణా కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. సరిహద్దు గ్రామాల్లో నకిలీ ఓటర్లపై నిఘా ఉంచాలన్నారు. సమావేశంలో తాండూర్ డీఎస్పీ బాలకృష్ణారెడ్డి, పేట సీఐ శివశంకర్ పాల్గొన్నారు.

గురుకులాల్లో సీట్ల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

పాలమూరు, మార్చి 22 : తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకులాల్లో 2024-25 విద్యా సంవత్సరానికి గానూ 6 నుంచి 9వ తరగతి వరకు మిగిలిన సీట్ల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు గురుకుల ప్రాంతీయ సమన్వయ అధికారి నాగార్జునరావు గురువారం తెలిపారు. దరఖాస్తులను HTTP://TGTWGURUKULAM.TELANGANA.GOV.IN వెబ్‌సైట్‌లో రూ.100 చెల్లించి ఈనెల 23వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఏప్రిల్ 21న ప్రవేశపరీక్ష ఉంటుందన్నారు.

దరఖాస్తుకు నేడు ఆఖరు..

పాలమూరు, మార్చి 22 : గురుకులాల్లో 2024-2025 విద్యా సంవత్సరానికి సంబంధించి 6, 7, 8, 9 తరగతుల్లో మిగులు సీట్ల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు గురుకులాల ప్రాంతీయ సమన్వయ అధికారిణి ఫ్లారెన్స్‌రాణి తెలిపారు. విద్యార్థులు 23లోగా www.tswreis.ac.in ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఏప్రిల్ 21న ప్రవేశపరీక్ష ఉంటుందని తెలిపారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత

ఊట్కూర్, మార్చి 22 : మండలకేంద్రానికి చెందిన కిష్టమ్మ వైద్య ఖర్చుల కోసం సీఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకున్నది. కాగా ఆమెకు రూ.16,500 మంజూరు కాగా అందుకు సంబంధించిన చెక్కును బాధిత కుటుంబానికి శుక్రవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సూర్యప్రకాశ్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ గోవిందప్ప, నాయకులు పాల్గొన్నారు.

నేటి నుంచి బ్రహ్మోత్సవాలు

ముస్తాబైన ఆలయం

పాలమూరు, మార్చి 22 : మండలంలోని మన్యంకొండ లక్ష్మీవేంకటేశ్వరస్వామి ఆలయానికి అనుసంధానంగా ఉన్న అలివేలు మంగతాయారు అమ్మవారి బ్రహ్మోత్సవాలు శనివారం నుంచి ప్రారంభంకానునట్లు ఆలయ ధర్మకర్త మధుసూదన్‌కుమార్ తెలిపారు. 27వ తేదీ వరకు ఉత్సవాలు కొనసాగుతాయన్నారు. మొదటిరోజు అమ్మవారికి అంకురార్పణ, రెండో రోజు ధ్వజారోహణం, దేవతాహ్వానం, మూడో రోజు కల్యాణోత్సవం, గరుడవాహన సేవ, విమాన రథోత్సవం, నాల్గవ రోజున అశ్వవాహన సేవ, ఐదో రోజున పూర్ణాహుతి, వసంతోత్సవం వంటి కార్యక్రమాలు ఘనంగా నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు.

రేపటి నుంచి..

నవాబ్‌పేట, మార్చి 22 : మండలంలోని ఆది బసవేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు ఆదివారం నుంచి నిర్వహించనున్నట్లు ఉత్సవ కమిటీ సభ్యుడు జంగయ్య తెలిపారు. 24న ప్రభోత్సవం, ప్రత్యేక పూజలు, భజన, 25న రథోత్సవం, పోమాల, పల్లెగడ్డ, కామారం, గురుకుంట గ్రామాలకు చెందిన భక్తుల ఆధ్వర్యంలో భజనలు, 26న శకటోత్సవం, ఎద్దుబండ్లు, వాహనాల ఊరేగింపు, 27న అగ్నిగుండం, 28న పార్వతీపరమేశ్వరుల కల్యాణం, అమృతస్నానం వంటి కార్యక్రమాలుంటాయని వివరించారు.

విగ్రహం ఏర్పాటు చేయాలి

మహబూబ్‌నగర్ అర్బన్, మార్చి 22 : జిల్లా కేంద్రంలోని పద్మావతికాలనీ గ్రీన్ బెల్ట్‌లో శుక్రవారం కుమ్మరిసంఘం ఆధ్వర్యంలో శాలివాహన చక్రవర్తి జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు బుగ్గన్న మాట్లాడుతూ శాలివాహన చక్రవర్తి విగ్రహాన్ని జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు రామచంద్రయ్య, రవిశేఖర్, నాగప్ప పాల్గొన్నారు.

ఇసుక టిప్పర్ పట్టివేత

నవాబ్‌పేట, మార్చి 22 : ఉదండాపూర్ రిజర్వాయర్ నుంచి ఇసుకను అక్రమంగా తరలిస్తున్న టిప్పర్‌ను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై అభిషేక్‌రెడ్డి తెలిపారు. ఎస్సై కథనం మేరకు.. జిల్లా కేంద్రంలోని టీడీగుట్టకు చెందిన ఇసుక వ్యాపారి తన టిప్పర్‌తో గురువారం అర్ధరాత్రి ఉదండాపూర్ రిజర్వాయర్ నుంచి ఫిల్టర్ ఇసుకను అక్రమంగా టిప్పర్‌లో లోడ్ చేసుకొని వెళ్తుండగా.. కాకర్లపహాడ్ గేట్ వద్ద పట్టుకొని పీఎస్‌కు తరలించి కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

జడ్చర్లలో..

జడ్చర్ల టౌన్, మార్చి 22 : మండలంలోని అమ్మపల్లి వాగు నుంచి ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకున్నట్లు ఎస్సై చంద్రమోహన్ తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం శుక్రవారం జడ్చర్లలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద పోలీసులు పెట్రోలింగ్ చేస్తుండగా అమ్మపల్లి వాగు నుంచి జడ్చర్లకు ఇసుక లోడ్‌తో వెళ్తున్న ట్రాక్టర్ పట్టుబడింది. ఇసుక తరలింపునకు ఎలాంటి అనుమతి లేదని తేలడంతో ట్రాక్టర్‌ను స్వాధీనం చేసుకొని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈమేరకు ట్రాక్టర్ డ్రైవర్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

నీటి కోసం ముందస్తు చర్యలు

మహ్మదాబాద్/భూత్పూర్, మార్చి 22 : వేసవిలో తాగునీటి సమస్య రాకుండా మహ్మదాబాద్‌లోని మిషన్ భగీరథ పైప్‌లైన్ లీకేజీలకు అధికారులు శుక్రవారం మరమ్మతులు చేయించారు. ఈ సందర్భంగా మిషన్ భగీరథ ఇంట్రా ఏఈ మద్దిలేటి మాట్లాడుతూ ఉమ్మడి మండలంలో భగీరథ నీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. అదేవిధంగా భూత్పూర్ మండలంలోని గ్రామాల్లో తాగునీటికి ఇబ్బందులేకుండా చర్యలు తీసుకోవాలని మండల అభివృద్ధి అధికారి ప్రభాకర్ కోరారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ నీటి పంచాయతీ కార్యదర్శులు గ్రామపంచాయతీ బోర్లను రిపేర్ చేసుకోవాలని తెలిపారు.